క్లుప్తంగా

వైభవంగా వేణుగోపాలుని కల్యాణం



పెనుగంచిప్రోలు: గ్రామంలో ఉన్న శ్రీరుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కల్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడి ఆధ్వర్యంలో కల్యాణాన్ని వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు దివంగత కొమరగిరి చంద్రకాంతారావు గృహం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ముత్యాల తలంబ్రాలు తీసుకు వచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమరగిరి రఘురామారావు, శ్రీఅయ్యప్పసేవాసమితి అధ్యక్షుడు వాసిరెడ్డి బెనర్జీ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి సీఎం కృషి

జుజ్జూరు(వీరులపాడు): ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్త శుద్ధితో పని చేస్తున్నారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలో వైస్ ఎంపీపీ షేక్ నాగుల్‌మీరా ఆధ్వర్యంలో చేపడుతున్న ఈద్గా గ్రౌండ్ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ముందుగా ముస్లిం మత గురువులతో కలిసి ప్రత్యేక నమాజ్ చేశారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కూడా ముస్లింలకు తాను, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ రమావత్ కోటి, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, గౌసియా జామా మసీదు ప్రెసిడెంట్ చిన్న మీరా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

శరీరానికి వ్యాయామం అవసరం

కొణకంచి(పెనుగంచిప్రోలు): శరీరానికి పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు వ్యాయామం కూడా అవసరమని వైద్యాధికారి కె.వాణి అన్నారు. వరల్డ్ హెల్త్ డే పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో రోగులకు పరీక్షలు నిర్వహించటంతో పాటు అవగాహన కల్పించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు.

ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

పెద్దాపురం(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్లుగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న మంచిని పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, సొసైటీ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

30 లోగా పన్ను బకాయిలు చెల్లిస్తే 5 శాతం రాయితీ

జగ్గయ్యపేట అర్బన్: పురపాలక సంఘ పరిధిలో ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు చెల్లించని వారు ఈనెల 30 వ తేదీ లోగా మొత్తం బకాయిలు ఒకేసారి చెల్లిస్తే వారికి 5 శాతం రాయితీ వర్తిస్తుందని మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2023–2024 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు మొదటి అర్ధ సంవత్సరం, రెండవ అర్ధ సంవత్సరం ఏక మొత్తంగా ఈనెల 30 వ తేదీ లోగా చెల్లించి రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ ఆన్‌లైన్ కౌంటర్‌లో పన్నులు కట్టించుకుంటారని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జగ్గయ్యపేటఅర్బన్: వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన కుక్కల రవి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జంగాల రవీంద్ర తమ ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి చిరు సహాయం చేశారు. అక్షర ఫౌండేషన్ ప్రతినిధి చైతన్య శుక్రవారం వారి నివాసానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ సభ్యులు పారా రామారావు, మార్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పల్టీ.. వ్యక్తికి గాయాలు

వీరులపాడు: సుబాబుల్ లోడుతో ఉన్న ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం మేరకు మండలంలోని చెన్నారావుపాలెం గ్రామం నుంచి సుబాబుల్ లోడుతో వస్తున్న ట్రాక్టర్ జుజ్జూరు గ్రామ సమీపంలోకి వస్తుండగా అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్ ట్రక్కులోని సుబాబుల్ కర్ర పక్కనే ఉన్న జల్లి నాగరాజుపై పడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. నాగరాజును 108 వాహనంలో హుటాహుటిన కంచికచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

జీసస్ త్యాగానికి నిదర్శనం గుడ్ ఫ్రైడే

నందిగామ: సబ్ డివిజన్ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే (క్రీస్తు కల్వరి శిలువలో మరణించిన రోజు)ను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.ఆర్‌సీఎం, సీఎస్ఐ చర్చిలతోపాటు అన్ని క్రైస్తవ సంఘాలకు చెందిన ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు శిలువ మరణం పొందే సమయంలో పలికిన మాటలను ధ్యానించి, ఆయా సందర్భాల్లో ఆయన అనుభవించిన శ్రమలను గుర్తు చేసుకున్నారు. గ్రామ గ్రామాన అన్ని చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరాధన కార్యక్రమాలు కొనసాగాయి. కొన్ని చోట్ల క్రీస్తు మాలధారులు ప్రత్యేకంగా తయారుచేయించిన శిలువను మోసి క్రీస్తు పొందిన శ్రమలను గుర్తు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఉపవాస దీక్ష ఆచరించారు. లెంట్ డేస్ (శ్రమల దినాలు)ను పురస్కరించుకుని 45 రోజులపాటు పలువురు క్రైస్తవులు చేపట్టిన ఉపవాస దీక్షలు గుడ్ ఫ్రైడేతో ముగిశాయి.గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని నందిగామ పట్టణంలో శుక్రవారం శిలువ మార్గం నిర్వహించారు. ఇందులో భాగంగా క్రీస్తు గెత్సెమను తోటలో శిలువ మరణానికి అప్పగించబడింది మొదలుకొని, శిలువలో కన్ను మూసే వరకు చోటు చేసుకున్న ఘటనల్లో ముఖ్య ఘట్టాలను స్తుతిస్తూ, వాటిని స్మరణ చేసుకుంటూ, సన్నుతి గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. ముక్కపాటి నగర్ వద్ద గల వేళంగిణి మాత చర్చి నుంచి ప్రారంభమైన శిలువమార్గం జాతీయ రహదారి మీదుగా రైతుపేట, సీఎం రోడ్డు, మెయిన్ బజారు, ప్రభుత్వాసుపత్రి రోడ్డులలో నిర్వహించిన అనంతరం 65 వ నంబరు జాతీయ రహదారి మీదుగా తిరిగి చర్చి వరకు కొనసాగింది.శిలువ యాత్రలో భాగంగా క్రీస్తు శిలువ మరణంలోని 14 ఘట్టాలను స్మరిస్తూ, పలుమార్లు పరలోక జపం, మంగళవార్త జపం, త్రిత్వస్తోత్రం జపించారు. పట్టణ శివారుల్లోని శిలువగిరి చర్చి ఆధ్వర్యంలో పట్టణంలోని డాన్‌బాస్కో పాఠశాల నుంచి శిలువగిరి వరకు ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో గల అత్యంత పురాతన సీఎస్ఐ చర్చిలో గుడ్‌ఫ్రైడేను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని మాగల్లు, రామిరెడ్డిపల్లి, పల్లగిరి, జొన్నలగడ్డ, అంబారుపేట, కొణతమాత్మకూరు, గోళ్ళమూడి, చెర్వుకొమ్ముపాలెం గ్రామాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు వైభవంగా నిర్వహించారు.



నందిగామలో ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన శిలువ మార్గంలో వాక్యోపదేశంలో పాల్గొన్న భక్తులు

చందర్లపాడు మండలంలో...

మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. మండల కేంద్రమైన చందర్లపాడుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు గ్రామాల్లో సిలువ మార్గం జరిగింది. ఈ సందర్భంగా ఆయా చర్చిల పరిధిలోని విచారణ కర్తలు వాక్యోపదేశం చేశారు.

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు: జీసస్ మహా త్యాగానికి గుర్తు అయిన గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక జీజీఎం, షాలోమ్ చర్చిలతో పాటు పలు చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ముచ్చింతాల ఆర్‌సీఎం చర్చి వారు పెనుగంచిప్రోలు నుంచి ముచ్చింతాల వరకు శిలువ మార్గం నిర్వహించటంతో పాటు జీసస్ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ దేవకుమార్, జోసఫ్‌పాల్, ప్రభుదాస్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేట అర్బన్: గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని పట్టణంలోని పలు చర్చిల్లో శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌సీఎం చర్చి విచారణ గురువులు ఫాదర్ స్వామినాథం ఆధ్వర్యంలో మత గురువులు, సిస్టర్లు, సంఘపెద్దలు, సంఘస్తులు పాల్గొని క్రీస్తు శ్రమల వృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లుగా శిలువ మార్గం ప్రదర్శన నిర్వహించారు. ఆనాడు క్రీస్తు శిలువమోస్తూ 14 స్థలాలలో ఆగిన సాదృశ్యాలను ప్రదర్శన ద్వారా వివరించారు. వేలాది మంది విశ్వాసులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రతినిధులు సురేష్, చార్లెస్, లంకపల్లి రవి, చార్లెస్, కిరణ్, ఫ్రాన్సిస్, రాంబాబు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. పోస్టాఫీసు వద్ద ఉన్న సీఎస్ఐ సెయింట్ థామస్ టౌన్ చర్చిలో డీనరీ చైర్మన్ డాక్టర్ డి.రాజు ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. విలియంపేట సీఎస్ఐ చర్చిలో డీనరీ చైర్మన్ జయరాజు, క్రిస్టియన్ పేటలోని సీఎస్ఐ చర్చిలో డీసీ గంధం రవి ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. కాకానినగర్‌లోని క్రైస్ట్ చర్చిలో పాస్టర్ ఎ.విజయరావు ఆధ్వర్యంలో, బలుసుపాడు రోడ్డులోని బేతేలు చర్చిలో బిషప్ జాన్‌బాబు ఆధ్వర్యంలో, విలియంపేటలోని జీజీఎఫ్ మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ జోసఫ్ కిరణ్ ఆధ్వర్యంలో, సీఎస్ఐ చర్చి, క్రిస్టియన్‌పేటలోని సీఎస్ఐ చర్చి, కోదాడ రోడ్డులోని బెతెస్థ ప్రార్థనా మందిరం, ఎల్లడ చర్చిలో, కొలిమి బజారులోని ఐపీసీసీ చర్చి, ఇంకా విద్యానగర్‌లో సీయోను పెంతెకోస్తు చర్చి, చిల్లకల్లు రోడ్డులో ది పెంతెకోస్తు చర్చి, ఆమోద ఇండస్ట్రీస్‌లోని చర్చిలలో, హోసన్నా మినిస్ట్రీస్‌లో, ఆర్టీసీ కాలనీలోని ఎల్ఈఎఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: సర్వ మానవాళి రక్షణకే ప్రభువు ఏసుక్రీస్తు సిలువ మోశారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ఏసు మార్గం ప్రేమ మార్గమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, చర్చి ఫాదర్లు, పెద్ద సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు.

● **బలుసుపాడు గ్రామంలో...**

గ్రామంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. సీఎస్ఐ చర్చిలో విలియంపేట డీనరీ చైర్మన్ సీహెచ్ జయరాజు సందేశం ఇచ్చారు. సంఘ పెద్దలు మైల నయోమి, యశోద, సునీత, జయరాజు, గాంధీ, బీసీఎం చర్చిలో పాస్టర్ డి.జయరాజు సందేశం ఇచ్చారు.

గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో సామినేని కృష్ణప్రసాద్

జగ్గయ్యపేట అర్బన్: గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం స్థానిక తొర్రగుంటపాలెంలోని పెంతెకొస్తు చర్చిలో జరిగిన ప్రార్థనల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పూసల పుల్లారావు, తొర్రగుంటపాలెం వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన శిలువ మార్గం ర్యాలీలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు పట్టణ ఎస్ఐ బీవీ రామారావు ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.

వీరులపాడులో...

వీరులపాడు: మనుషుల పాప విమోచనకే ప్రభువు ఏసు సిలువపై రక్తం చిందించారని నిత్య సహాయ మాత ఆలయ ఫాదర్ ములుగుమాటి జోసఫ్ సుగుణరావు అన్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామంలోని నిత్య సహాయమాత ఆలయంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో సిలువ మార్గం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి విజయపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ తమ్మా జ్ఞానారెడ్డి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

● బోడవాడ, జమ్మవరం విచారణ పరిధిలోని పరిశుద్ధ లూర్దుమాత ఆలయంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫాదర్ సాలే వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కర్ల స్వాతి, నాయకులు దాసు, రాజు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

● పొన్నవరం గ్రామంలోని ఫెయిత్ బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా పాస్టర్ గొర్రెపాటి రత్నం, ఇమ్మానియేలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సిలువ మార్గం నిర్వహించారు.

కంచికచర్లలో...

కంచికచర్ల: మానవులు చేసిన పాపాలకు క్రీస్తు సిలువపై మరణం పొందాడని సీఎస్ఐ పాస్టర్ జాన్ కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కంచికచర్ల సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా విశ్వాసులు, భక్తులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆలయాల్లో ఉండి క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను పాస్టర్లు బోధించారు.



జగ్గయ్యపేటలో శిలువమార్గం ర్యాలీలో పాల్గొన్న విశ్వాసులు



పెనుగంచిప్రోలులో శిలువ మోస్తున్న భక్తులు



బోడవాడ, జమ్మవరం విచారణ పరిధిలో సిలువ మార్గం నిర్వహిస్తున్న భక్తులు

చేసిన మంచిని ప్రజలకు వివరించాలి

ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గత ప్రభుత్వానికి మన ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలకు ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకుని మద్దతు తెలిపిన వారి డోర్‌కు, ఫోన్‌కు స్టిక్కర్ అంటించాలని సూచించారు. 8296082960 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తెలపాలని కోరాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, సర్పంచ్ సూరా వెంకట నర్సమ్మ, నాయకులు సూర కొండ, బొల్లినేని శ్రీనివాసరావు, మంచాల చంద్రశేఖర్, లక్ష్మణ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైఎస్సార్ సీపీ నేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, వలంటీర్లు, గృహ సారథులు, నవాబుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గాంధీ, వైఎస్సార్ సీపీ నాయకులు, లబ్ధిదారులు

పెనుగంచిప్రోలులో...

పెనుగంచిప్రోలు: పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కుటుంబ సభ్యులతో మమేకమై గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి గల తేడాను వివరించటంతో పాటు వారి నుంచి ప్రభుత్వపాలనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లిలో...

పోలంపల్లి(వత్సవాయి): మండలంలోని పోలంపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా వివరించి లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాడుగుల లాజర్, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కాటేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్తు

జగ్గయ్యపేట: మండలంలోని అన్ని గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గృహ సారథులు శుక్రవారం నిర్వహించారు. చిల్లకల్లులో ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, సచివాలయ మండల కన్వీనర్ దొంగల జానకిరామయ్యతో పాటు గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను ఇళ్ల గృహ యజమానుల అనుమతితో అంటించారు. అన్నవరం, పోచంపల్లి, అనుమంచిపల్లి గ్రామాలలో గృహ సారథులు ప్రచారం చేశారు.

తొర్రగుంటపాలెంలో...

జగ్గయ్యపేటఅర్బన్: రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆయన చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం దోహదపడుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక అద్దాలబజారు, తొర్రగుంటపాలెంలో జగనన్నే మా భవిషత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, చైతన్య శర్మ, సచివాలయ కన్వీనర్లు కాసర్ల బాలస్వామి, ధరావత్ శ్యామల, పూలనాగరాజు, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం

కంచికచర్ల: మా భవిష్యత్తు జగనన్న అనేది ప్రజల ఆకాంక్ష అని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ అన్నారు. మండలంలోని పెండ్యాలలో శనివారం జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ తోపాటు వలంటీర్లు, గృహసారథులు ప్రారంభించారు. కంచికచర్లలో వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ అధ్యక్షులు నన్నపనేని నరసింహారావు, వేమా సురేష్‌బాబు, సర్పంచి వేల్పుల సునీత, నాయకులు దేవరకొండ గురవయ్య, నారిశెట్టి శ్రీనివాసరావు, గ్రంధి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గృహసారథులు, వలంటీర్లతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

సంతృప్తి చెందితేనే ఆశీర్వదించండి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: నాలుగేళ్ల ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తి చెందితేనే మరోసారి ఆశీర్వదించమని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి కూడా ఇప్పటివరకు నా పాలనపై నమ్మకం ఉంటేనే ఆశీర్వదించండి అని ప్రజల ముందుకు వెళ్లిన చరిత్ర లేదన్నారు.

85,020 గృహాలకు జగనన్న సైన్యం

నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 68 గ్రామ, వార్డు సచివాలయాలున్నాయని అరుణ కుమార్ తెలిపారు. వీటి పరిధిలో 1417 మంది వలంటీర్‌లు ఉండగా 2,834 మంది గృహ సారథులు, 204 మంది సచివాలయ కన్వీనర్‌లు ఉన్నారని చెప్పారు. వీరంతా నియోజకవర్గంలోని సుమారు 85,020 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చేసిన మంచిని వివరిస్తారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యుడు షేక్ యాకుబ్ వలీ, నాయకులు కొమ్మినేని మహేంద్ర, బొల్లినేని శ్రీనివాసరావు, నాదెండ్ల నరేంద్ర పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

రేషన్ బియ్యం పట్టివేత

103 బస్తాలు స్వాధీనం చేసుకున్న అధికారులు

నందిగామ(చందర్లపాడు): అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని అర్ధరాత్రి సమయంలో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పౌరసరఫరాల శాఖ డెప్యూటీ తహసీల్దార్ కె.రామ్మూర్తి రెడ్డి తెలిపిన సమాచారం ప్రకారం చందర్లపాడులో గురువారం అర్ధరాత్రి సమయంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ నాగేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి చందర్లపాడుకు వచ్చారు. ఆ సమయంలో ఓ మినీ వ్యాన్‌లో తరలించేందుకు సిద్ధంగా ఉన్న 103 బస్తాలు(52 క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యాపారి పరారు కావడంతో వాహనాన్ని చందర్లపాడు పోలీసులకు అప్పగించి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

వేదాద్రికి పాదయాత్రగా భక్తులు

పరిటాల(కంచికచర్ల): మండలంలోని పరిటాల గ్రామానికి చెందిన సాయిబాబా భక్త సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులు గ్రామం నుంచి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వేదాద్రిలో కొలువై ఉన్న నరసింహస్వామి కల్యాణాన్ని తిలకించేందుకు శుక్రవారం కాలినడకన బయలుదేరారు. 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న వేదాద్రిలో ఉన్న స్వామి వారిని దర్శించుకుని,



స్వామి వారి కల్యాణం తిలకించేందుకు మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

వెలదికొత్తపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

నందిగామ టౌన్: గడపగడపకు అభివృద్ధి, సంక్షేమం అందించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి పథకాల క్యాలెండర్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ చింతోటి వీర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు గుడేటి నాగమల్లేశ్వరి, నాయకులు కొల్లి హనుమంతరావు, పృథ్వీరావు, చింతోటి సత్యనారాయణ, వంకాయలపాటి భాను, శ్రీను, పలువురు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

పరిటాలలో...

కంచికచర్ల: పరిటాల గ్రామంలో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు శుక్రవారం రాత్రి 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు కోరగా, త్వరలోనే జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని ప్రజలందరికీ తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, గ్రామ గృహసారథుల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, నాయకులు మార్త శ్రీనివాసరావు, యద్దనపూడి విజయారావు తదితరులు పాల్గొన్నారు.



వెలదికొత్తపాలెంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కనులపండువగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం



వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవంలో వాయిద్యకారుల మేళతాళాలు

తిరుమలగిరి(జగ్గయ్యపేట): గ్రామంలో ఉన్న వాల్మీకోద్భవ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం కనుల పండువగా జరిగింది. స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక రథంపై ఉంచి గ్రామంలో ఊరేగించారు. దాదాపు ఐదు గంటల పాటు రథోత్సవానికి గ్రామస్తులు వారు పోసి పూజలు చేశారు. ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాధా సుబ్రహ్మణ్యం, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.